## పాఠం 8

# విత్తుట మరియు కోయుట

## (హోషేయ 8)

ఇశ్రాయేలు యొక్క పాపానికి ప్రతిఫలం ఇయ్యబడింది. హోషేయ 8వ అధ్యాయం వాటిని గురించి చెప్తుంది. ప్రజల పాపమును బట్టి "శత్రువు" ఇశ్రాయేలును "తరుమునని" (8:3) ఈ అధ్యాయంలో దేవుడు చెప్తున్నాడు. దేశం "విసర్జింపబడును" (8:4). దేవుని కోపం "వారి మీద" రగులుకొంది (8:5); వారు "ప్రళయ వాయువును కోయనున్నారు" (8:7) మరియు వారు "మ్రింగవేయబడనున్నారు" (8:8). అన్యరాజులు పెట్టు భారము చేత "వారు తగ్గిపోనున్నారు" (8:10). దేవుడు వారి "దోషమును జ్ఞాపకమునకు తెచ్చుకుని వారి పాపములు బట్టి వారిని శిక్షించును," లేదా "ఐగుప్తునకు కొనిపోవును" లేక చెరలోనికి కొనిపోవును (8:13). వారి శ్రేష్టమైన "నగరులు ఆయన అగ్నిచేత కాల్చివేయును" (8:14).

తీర్పునకు గల కారణాలు ఏమిటి? ఈ అధ్యాయాన్ని కూలంకుషంగా పరిశీలించడమును ఛార్లెస్ యల్. ఫీన్‌బర్గ్ ఇస్తున్నాడు, "రెండు చిన్న మాటయైన సూటియైన విషయాలతో" ఆరంభించిన తరువాత, ప్రవక్త చెప్పిన విధంగా, రాబోవు తీర్పునకు ఐదు నిర్దిష్ట కారణాలను అధ్యాయం ఇస్తుంది: (1) నిబంధన అతిక్రమణ మరియు దేవుని విధులు దాటిపోవడం (8:1–3), (2) ఆయన అనుమతి లేకుండా రాజులను, అధిపతులను నియమించడం (8:4), (3) విగ్రహారాధన (8:4–6), (4) అష్షూరు మరియు ఇతర దేశములనుండి సహాయాన్ని కోరడం (8:7–10), మరియు (5) విగ్రహరూపక మరియు అనామక ఆరాధన (8:11–14).[1]

### దేవుని నిబంధనను వ్యతిరేకించడం (8:1–3)

> [1]బాకా నీ నోటను ఉంచి ఊదుము, జనుల నా నిబంధన నతిక్రమించి నా ధర్మశాస్త్రమును మీరియున్నారు గనుక పక్షిరాజు వ్రాలినట్టు శత్రువు యెహోవా మందిరమునకు వచ్చునని ప్రకటింపుము.

రాబోవు యుద్ధంలో వారి రాజులు నశిస్తారని, అప్పుడు దేశం చెరలోకి వెళ్ళిపోతుందని (7:16). ప్రవక్త జరుగుతున్న సంఘటనలాగే వివరిస్తున్నాడు. బాకా నాదము ఒక హెచ్చరికను అందిస్తున్న విధంగా, దేశము మీదకు "శత్రువు" సైన్యము వస్తుందని ప్రవక్త హెచ్చరిస్తున్నాడు. వారు "యెహోవా మందిరము," మీదికి వచ్చుచున్నారు అని 8:1లో నున్న మాట ఇశ్రాయేలీయులు దేశాన్ని సూచిస్తుంది.[2] ఇశ్రాయేలు ఎందుకు దండెత్త బడింది? ఎందుకంటే ప్రజలు దేవుని నిబంధనను మీరి ఆయన ధర్మశాస్త్రన్ని అతిక్రమించారని ప్రభువు మరోసారి చెప్తున్నారు.[3]

> [2]వారు–మా దేవా, ఇశ్రాయేలు వారలమైన మేము నిన్ను ఎరిగియున్న వారమేయని నాకు మొఱ్ఱపెట్టుదురు; [3]ఇశ్రాయేలీయులు సన్మార్గమును విసర్జించిరి గనుక శత్రువు వారిని తరుమును.

భవిష్యద్ యుద్ధం వివరించబడిన తరువాత, ఇశ్రాయేలు ప్రజలు విమోచన కొరకు, "మా దేవా, ఇశ్రాయేలు వారలమైన మేము నిన్ను ఎరిగియున్న వారమే!" అని కేకలు వేయుదురు. వారింతకు ముందు వద్దనుకున్న దేవుని జ్ఞానాన్ని (చూడండి 4:1, 6), ఇప్పుడు కలిగియున్నామని చెప్పుకుంటున్నారు. విషాదకర విషయమేమంటే, నాశన సమయం వచ్చినప్పుడు వారు పెట్టిన మొఱ్ఱ ఏమీ సాధించలేకపోయింది. అప్పటికే దేవున్ని "ఎరిగియుండడం" ఆలస్యమైపోయింది.[4] ఎందుకంటే వారు "సన్మార్గమును విసర్జించిరి" అనగా దేవున్ని, ఆయన విధానాలను వారు విడిచిపెట్టారు[5] – ఇక వారు చెయ్యాల్సింది "శత్రువు వారిని తరుముటను" ఎదురచూడడమే.

### తమ స్వంత రాజులను ఎన్నుకోవడం మరియు విగ్రహారాధన జరిగంచడం (8:4–6)

ఉత్తర రాజ్యము యొక్క నాశనమునకు దారితీసిన ఇతర పాపములను కూడా హోషేయ పేర్కొంటున్నాడు:

> [4]నాకు అనుకూలులుకాని రాజులను వారు నియమించుకొనియున్నారు, నేనెరుగని అధిపతులను తమకుంచుకొని యున్నారు, విగ్రహ నిర్మాణమందు తమ వెండి బంగారములను వినియోగించుట చేత వాటిని పోగొట్టుకున్నారు.

మొదటిగా; వారి "రాజులు" మరియు "అధిపతులు" దేవుని నిర్ణయం ప్రకారం నియమింపబడలేదు. రెండవదిగా, తమ సమృద్ధికి నెలవైన "వెండి బంగారములను" "వారు విగ్రహ నిర్మాణం నిమిత్తం వినియోగించారు." వారలా చేయడం ద్వారా "వాటిని పోగొట్టుకున్నారు." వారు విగ్రహారాధనకు ప్రతిఫలంగా "నాశనం కలగడమే గాకుండా," దేవుని కాపుదల ఆశీర్వాదాలను పోగొట్టుకున్నారు. వారు నాశనమును కొని తెచ్చుకునేందుకే విగ్రహారాధన జరిగించారని హోషేయ చెప్పేలా దేవుడు చేస్తున్నాడు.

తరువాతదిగా, ఇశ్రాయేలును దేవుని నుండి దూరం చేసిన విగ్రహారాధన యొక్క ప్రారంభ కార్యం గురించి హోషేయ చెప్పెలా దేవుడు చేస్తున్నాడు:

> [5]షోమ్రోనూ, ఆయన నీ దూడను (విగ్రహము) విసర్జించెను నా కోపము వారి మీదకి రగులుకొనెను. ఎంతకాలము వారు పవిత్రత నొందజాలకయుందురు? [6]అది ఇశ్రాయేలువారి చేతిపనియే గదా! కంసాలి దానిని చేసెను, అది దైవము కాదు గదా; షోమ్రోను చేసుకొనిన ఈ దూడ ఛిన్నాభిన్నములగును.

"షోమ్రోను యొక్క దూడ" ఏమిటి? ఇది ఉత్తర రాజ్యం మరియు రాజధానియైన షోమ్రోను చరిత్రలోనే ప్రసిద్ధముగా ఎంచబడిన బేతేలులోని దూడ అయ్యుండవచ్చు. (చూడండి 1 రాజుల 12; ఆమోసు 7).[6] ఉత్తర గోత్రీకులు యూదా వారినుండి విడిపోయే సందర్భంలో వారి రాజైన యరొబాము రెండు దూడలను చేయించి ఒకటి బేతేలులోను మరొకటి దానులలోను ప్రతిష్టింప చేశాడు. అప్పుడు ఇశ్రాయేలు వారితో, "ఐగుప్తు దేశము నుండి మిమ్మును రప్పించిన మీ దేవుడు ఇవే" అని చెప్పాడు (1 రాజులు 12:28బి).

ప్రవక్తలను ఈ రెండు దూడ విగ్రహాలు ఉత్తర రాజ్యపు విగ్రహారాధనకు సాక్ష్యంగా నిలిచాయి. వీరి విగ్రహారాధనను బట్టి దేవుని కోపం "వారి మీద రగులతూనే" ఉండి "వారు పవిత్రత నొందకుండా" చేసింది (హోషేయ 8:5).

ఇశ్రాయేలు అన్యదేవతలను పూజించడం అన్నది అనాచారముగా హోషేయ పేర్కొంటూ, "అది ఇశ్రాయేలు వారి చేతి పనియే గదా" అని చెప్తున్నాడు – ఇది హేయమైన విగ్రహారాధనా ఆచారం! ఇశ్రాయేలు యొక్క విగ్రహారాధనను గురించి తన ప్రవచనాన్ని ముగిస్తూ "షోమ్రోను దూడ" మనుష్యుల చేతులతో చేయబడింది కాబట్టి, ఇది "ఛిన్నాభిన్నములయ్యేది" కాబట్టి, ఇది దేవుడు కాదు అని ముగిస్తున్నాడు (8:6). దీనికి భిన్నంగా యెహోవా దేవునికి ఆదియు, అంతమును లేదు ఆయన భూపాలకుడు.

## అన్య దేశములతో సంధి చేసుకోవడం (8:7–10)

> 7వారు గాలిని విత్తియున్నారు గనుక ప్రళయ వాయువు వారికి కోతయగును. విత్తినది పైరు కాదు, మొలక కాదు, పంట యెత్తినది అది పంటకు వచ్చిన యెడల అన్యులు దాని తినవేతురు. 8ఇశ్రాయేలు వారు తినివేయబడుదురు. ఎవరికిని ఇష్టముకాని ఘటము వంటివారై అన్యజనులలో నుందురు.

ఇశ్రాయేలు యొక్క పాపం గురించి చెప్పిన తరువాత, దేవుడు వారి శిక్షను గురించి చెప్తున్నారు. వారు గాలిని విత్తడం వలన "ప్రళయ వాయువును కోత కోస్తున్నారు" (8:7). ఇంకా చెప్పాలంటే, వారు కోసిన దానిక ఎన్నోరేట్లు అధికంగా వారు కోత కోయనున్నారు. వారు చేసిన ప్రతి పాపమునకు పదియంతలుగా, నూరంతలుగా శిక్షించబడనున్నారు. అంతేగాక, "విత్తినది పైరుకు రాదు," ఒకవేళ వచ్చినా "అన్యులు," – దొంగలు, ఇతర శత్రు సైన్యపు వారు దాన్ని తినివేయుదురు.

ఇశ్రాయేలు పాపములకు ప్రతిఫలాలను హోషేయ ఇంకనూ చెప్తున్నాడు. ఇప్పుడే జరగుతన్నట్లుగా భవిష్యత్తును గురించి చెప్తూ "వారు అన్యజనులలో నుందురు" అని చెప్తున్నాడు (8:8). ఇశ్రాయలీయులు "తినివేయబడుదురు" లేదా కొనిపోబడుదురు అని చెప్తున్నాడు. వారు చెరలోకి వెళ్ళిన తరువాత, "ఎవరికిని ఇష్టము కాని ఘటము వంటి వారగుదురు" – అనగా, పాతగిలిపోయిన మట్టికుండ ఎలాగయితే, పనికి రాకుండా, ఉండి పారవేయబడుటకు మాత్రమే ఉంటుందో వీరు కూడ అలాగే ఉంటారు.

> 9అడవి గార్దభము తన ఆశ తీర్చుకొనబోయినట్లు ఇశ్రాయేలు వారు అష్షూరీయుల యొద్దకు పోయిరి; ఎఫ్రాయిము కానుకలు ఇచ్చి విటకాండ్రను పిలుచుకొనెను. 10వారు కానుకలు ఇచ్చి అన్యజనులలో విటకాండ్రను పిలుచుకొనినను ఇప్పుడే నేను వారిని సమకూర్చుదును; అధిపతులుగల రాజు పెట్టు భారముచేత వారు త్వరలో తగ్గిపోవుదురు.

ఇశ్రాయేలు "అడవి గార్దభము వలె" తన ఆహారం నిమిత్తం ఒంటరిగా తిరుగులాడుతుంది (చూడండి ఆదికాండము 16:12; యోబు 24:5).[7] ఇశ్రాయేలు సైన్యం అష్షూరుతో సంధి చేసుకోవడం ద్వార తమకు ఆహారం దొరకుతుందని యోచించారు. అలాగే ఇశ్రాయేలు ఒక వేశ్యతోనూ పోల్చబడింది. తన కోరికను తీర్చుకునేందుకు ఇశ్రాయేలు వారికి కానుకలు ఇచ్చింది. "ప్రేమికులను" లేక "దేశములతో సంధి చేసుకొనేందుకు" ఇశ్రాయేలు వారికి

"కానుకలు" చెల్లించాలి. దేవునికి వ్యతిరేకమైన అట్టి సంధిని చేసుకునేందకు ఇశ్రాయేలు వెల చెల్లించింది. అయితే వారి సంధి స్నేహాలు దేవుని ఉగ్రతను ఆపలేకపోయాయి. తన పాపమును బట్టి ఇశ్రాయేలు శక్తిలోనూ, జనాభాలోనూ, ఘనతలోనూ, సమృద్ధిలోనూ తగ్గిపోవుట ఆరంభించింది. వారు తగ్గిపోవుటకు, తమ సమస్యలకు కారణము అధిపతులు, రాజులు వారి మీద భారమును పెట్టడమే! ఈ అధిపతులు అష్షూరు రాజను గురంచినదై యుండవచ్చు (8:10).

ఈ వ్యాఖ్యానం సరైన వ్యాఖ్యానముగా NASBలో కన్పిస్తుంది. 10వ వచనం చివరి భాగం విషయమై హైలీ ఇలా చెప్తున్నాడు, "ఇశ్రాయేలు ఎవరి నుండయితే సహాయం పొందాలనుకుందో ఆ అష్షూరు అధిపతులే వారిని తగ్గించి వేశారు."[8] ఈ వచనాన్ని ఇతర తర్జుమాలు విభిన్నంగా అనువదిస్తున్నా చివరకు NASBలోని అర్థాన్ని అవి ఇస్తున్నాయి.

> "అధిపతులు గల రాజు పెట్టు భారము చేత వారు దుఃఖపడుదురు" (NKJV).
>
> "బలమైన రాజు క్రింద అణచబడి వారు కృశించిపోవుదురు" (NIV).
>
> "అధిపతులు, రాజుల క్రింద నలిగి వారు నశించిపోదురు" (NRSV).
>
> "రాజులు, అధిపతుల క్రింద వారు త్వరలోనే విడువబడుదురు" (REB).
>
> "భారము పెట్టి రాజులు, అధిపతులు వారిని చీల్చివేయుదురు!" (NAB).
>
> "అధిపతులు గల రాజు భారమును వారు చూచెదరు" (NJB).

## వ్యర్థమైన ఆరాధనతో దేవున్ని వెక్కిరించడము (8:11-14)

> 11ఎఫ్రాయిము పాపమునకు ఆధారమగు బలిపీఠములను ఎన్నెన్నో కట్టెను, అతడు పాపము చేయుటకు అవి ఆధారములాయెను. 12నేను అతని కొరకు నా ధర్మశాస్త్రమును పరిపూర్ణముగా వ్రాయించి నియమించినను వాటిని అతడు అన్యములుగా ఎంచెను.

ఉత్తర రాజ్యం "ఎన్నో బలిపీఠములను కట్టింది" (8:11). వారు యరొబాము కట్టించిన అన్యదేవతా ఆరాధన బలిపీఠములకు మ్రొక్కడమే గాకుండా (అతని మాదిరని అనుసరించి) దేశమందంతటనూ ఎన్నో ఉన్నత స్థలముల బలిపీఠములను కట్టుకున్నారు. బలిపీఠములు దేవున్ని ఉద్దేశించినవైనా, అన్యదేవతలను ఉద్దేశించినవి అయినా అవి పాపమునే వారికి ప్రతిఫలంగా ఇచ్చాయి.[9]

ఇశ్రాయేలును తిరిగి తన యొద్దకు తెచ్చుకునేందుకు దేవుడు చేసిన ప్రతి పనిని ఇశ్రాయేలు తిరస్కరించింది. "నేను అతని కొరకు నా ధర్మశాస్త్రమను పరిపూర్ణముగా వ్రాయించి నియమించాను" అని దేవుడు చెప్పడం ద్వారా ఇశ్రాయేలు మీద దేవునికున్న ప్రేమను తెలియజేస్తుండగా (8:12),[10] వారు ప్రేమతో ప్రతిస్పందించలేదని హోషేయ చెప్తున్నాడు. ఒక వ్యాఖ్యానకర్త ఈ వచనాన్ని కఠినత్వం, వ్యంగ్యం, వివాదం ఉన్న వచనంగా చెప్తున్నాడు. "ఇది దేవుని విధిని కాదనడం. ఆయన ధర్మశాస్త్రాన్ని తిరస్కరించడం అనే పాపాన్ని చూపిస్తుంది"[11] అని చెప్తున్నాడు. "పరిపూర్ణమైన ధర్మశాస్త్రము" అనేది అతిశయోక్త రూపం. అయితే పాల్ టి. బట్లర్ ప్రకారం, దేవుడు మోషే ద్వారా, తన యాజకుల ద్వారాను,

ప్రవక్తల ద్వారా ఇచ్చిన సూచనలు, ఆజ్ఞలు, అన్ని విషయాలను గురించి ఇది చెప్తుంది.[12]

అయితే దేవుడు ఎన్ని విధులను ఇచ్చినా, వాటిని అనుసరించని ఆయన ప్రజలు మాత్రం అవన్ని అన్యముగానే ఉన్నాయి. దేవుడు ఏం చెప్పినా, చేసినా ఇశ్రాయేలు పశ్చాత్తాపపడేందుకు తిరస్కరించింది.

> [13]నా కర్పింపబడిన పశువులను వధించి వాటిని భుజించుదరు; అట్టి బలులయందు యెహోవాకు ఇష్టము లేదు, త్వరలో ఆయన వారి దోషమును జ్ఞాపకమునకు తెచ్చుకొని వారి పాపములు బట్టి వారిని శిక్షించును; వారు మరల ఐగుప్తునకు వెళ్ళవలసి వచ్చెను. [14]ఇశ్రాయేల వారు తమకే నగరులను కట్టించుకని తమ సృష్టికర్తను మరచియున్నారు; యూదా వారు ప్రాకారములు గల పట్టణములను చాల కట్టియున్నారు. అయితే నేను వారి పట్టణములను అగ్నిచే తగుల బెట్టెదను, అది వాటి నగరులను కాల్చివేయును.

ఇశ్రాయేలునకు "బలిపీఠములు ఎన్నో ఉన్నట్లు" (8:11), వారు మరెన్నో బలులను అర్పింప ఇష్టం చూపారు – అయితే, అవన్నీ దురుద్దేశమైనవే. వారు దేవుని సంతోషపరిచేందుకు గాకుండ, తమకు మాంసం దొరుకుతుందన్న ఆశతోనే వారు బలులు అర్పించారు.[13] అందుకే, అట్టి వాటియందు దేవునికి "ఇష్టము లేదు" (8:13). దేవుని నిధులను తిరస్కరించడం మరియు దేవునికి బలులను అర్పించేందుకు మనసు లేకపోవడం వంటి వాటికి ప్రతిఫలంగా దేవుడు వారిని చెరలోనికి పంపించడం ద్వారా "వారి దోషమును జ్ఞాపకమునకు తెచ్చుకుని వారి పాపములను బట్టి వారిని శిక్షించును" "మరల ఐగుప్తునకు వెళ్ళడం" అనేది ఇది వరకు ఐగుప్తు అనుభవాన్ని సూచిస్తుంది. అయితే వారు ఐగుప్తుకు గాకుండా అష్షూరుకు వెళ్ళనున్నారని 11:5 చెప్తుంది.

ఉత్తర రాజ్యమైన ఇశ్రాయేలు, దక్షిణ రాజ్యమైన యూదాకు సారూప్యంగా వారిద్దరూ దేవున్ని మరచి పోయారు.[14] వారు సమృద్ధిగా నున్నప్పుడు, "నగరులను," కోటలను నిర్మించుకన్నారు (చూడండి 10:14); వారి నగరుల మీదకు దేవుడు "అగ్నిని" పంపించినప్పుడు అవన్నీ నాశనమై పోతాయి (8:14). దండెత్తిన సైన్యం నిజంగానే దేవుని ప్రజల నగరులను అగ్నితో కాల్చివేసింది.

## అన్వయింపు
## హోషేయ 8

### దేవుని జ్ఞానాన్ని కలిగియున్నామని అపోహపడడం (8:2)

నాశన వార్తను విన్నప్పుడు ఇశ్రాయేలు వారు, తాము దేవుని ఎరిగియున్నామని చెప్పుకున్నారు. దేవుని పక్షాన హోషేయ వ్రాస్తూ "మా దేవా, ఇశ్రాయేలు వారమైన మేము నిన్ను ఎరిగియున్న వారమే అని నాకు మొర్రపెట్టుదురు!" (8:2) అని చెప్తున్నాడు – అయితే వారు అబద్ధ మాడుతున్నారు! వారు దేవుని జ్ఞానాన్ని తిరస్కరించారు, దాని ఫలింగా దేశంలో "దేవుని గూర్చిన జ్ఞానం లేదు" (4:1; చూడండి 4:6). దేవుని జ్ఞానాన్ని కలిగియున్నామని వారు నటిస్తుండగా అది రాబోవు నాశనాన్ని తప్పించలేదు.

మనం దేవున్ని ఎరిగియున్నామా? మనకు తెలుసనే అనుకుంటున్నాము ఇశ్రాయేలు వలె పొరబడుతున్నామేమో. (కొంతమంది దేవున్ని ఎరిగియున్నామని అబద్ధమాడుతుంటారు కూడా.)

అటువంటి వారి గురించి పౌలు ఇలా వ్రాస్తూన్నాడు, “దేవుని ఎరుగుదమని వారు చెప్పుకొందురు గాని, అసహ్యులును అవిధేయులును ప్రతి సత్కార్యము విషయము భ్రష్టులునైయుండి తమ క్రియల వలన ఆయనను ఎరుగమన్నట్టున్నారు” (తీతుకు 1:16). తన మాటలు వింటున్న వారు “ప్రభువా” అని పిలుస్తూ ఆయనకు ఎందుకు లోబడడం లేదు? అని యేసు వారిని అడుగుతున్నారు (లూకా 6:46). కొండ మీద ప్రసంగంలో ఆయన మాట్లాడుతూ, “ప్రభువా, ప్రభువా” అని పిలుచువారు, ఆయన నామంలో సత్కార్యములు చేసినంత మాత్రాన వారు పరలోకంలో ప్రవేశింపరని చెప్తున్నారు (మత్తయి 7:21–23). ఈనాడు కూడా, అప్పటి ఇశ్రాయేలు వలె, ఒక వ్యక్తి దేవున్ని “ఎరిగియుందుమని” చెప్పుకుంటూ ఆయన్ను “ఎరుగకుంటే,” దేవునితో సరైన సహవాసం కలిగియుండనట్లే.

మనం దేవున్ని ఎరిగియున్నామా? మనం దేవున్ని ఎరిగియున్నామని చేసి చూపడం కంటే చెప్పడం ప్రధానం కాదు, ఆయన చిత్తానికి నిజంగా లోబడియుండడం ద్వారానే మనమాయన్ను ఎరిగి యుండగలం.

### విత్తడము మరియు కోయడము (8:7)

“వారు గాలిని విత్తి ప్రళయ వాయును కోయుచున్నారు” (8:7; చూడండి 10:12, 13) అని హోషేయ వ్రాస్తున్నాడు. ఇశ్రాయేలు యొక్క పాపమునకు ప్రతిఫలం భారీగానే ఉండనుంది. వారు చేసిన పాపములు “గాలి” కంటే వారు పొందనున్న “ప్రళయవాయువు” ఎంతో పెద్దది.

“మనుష్యుడు ఏమి విత్తునో, దాన్నే కోయును” (గలతీయులకు 6:7) అని పౌలు చెప్పింది ఎంతో సత్యం, అలాగే మనుష్యడు (లేదా దేశం) విత్తిన దానికంటే ఎంతో అధికముగా కోయునని హోషేయ చెప్పినది కూడా ఎంతో వాస్తవం.

ఈ సూత్రం భౌతిక ప్రపంచంలో సత్యం. ఒక మనుష్యుడు చేతి నిండా చిక్కుడు గింజలు నాటితే ఎన్నో రెట్ల చిక్కుడు కాయలను అతడు కోస్తాడు. నైతికంగా మనం విత్తిన దాని కంటే ఎంతో మనం అనుభవిస్తాము, క్షణికావేశంలో అతడు అనే మాటలకు శాశ్వతంగా సంబంధాలను కోల్పోతాడు. తాగి వాహనాన్ని నడుపుతూ తప్పు చేసిన వ్యక్తి చేయకూడని తప్పును (ప్రమాదం) చేస్తాడు, రెండు నిమిషాల్లో బ్యాంకును దోచుకున్న వ్యక్తి రెండు దశాబ్దాల పాటు జైల్లో ఉంటాడు. ఒక యవ్వనస్థులైన స్త్రీ పురుషులు కాముక త్వమునకు లోబడితే, రాబోవు యాభైఏళ్ళు దాని ప్రతిఫలాన్ని వారు అనుభవించాలి.

ఈ వాక్యం మనకు ప్రధాన ఆత్మీయ సత్యాన్నీ తెలియజేస్తుంది. ఇక్కడ దేవుడున్నాడు, విషయం ఎంత చిన్నదైనా సరే, ప్రతిఫలం ఉంటుంది. ఆయన ఆజ్ఞలకు లోబడకుంటే అది పాపం, అందుకు క్షమాపణ కోరుకుంటే, రాబోవు నాశన్నాని తప్పించుకోలేము. మరోసారి దేవుని ఆజ్ఞలనుండి మనం పారిపోయే ముందు, “నేను గాలికి విత్తి ప్రళయ వాయువును కోయబోతున్నానా?” అని మనల్ను మనం ప్రశ్నించుకోవాలి.

---

సూచనలు

[1]ఇక్కడి నుండి తీసుకోబడింది Charles L. Feinberg, *The Minor Prophets* (Chicago: Moody Press, 1990), 41. [2]Homer Hailey, ఈ వచనం మీద వ్యాఖ్యానిస్తూ “ఇశ్రాయేలు ప్రజలు”ను దేవుని “సంఘం లేదా కుటుంబంగా”

చెప్తున్నాడు. (Homer Hailey, *A Commentary on the Minor Prophets* [Grand Rapids, Mich.: Baker Book House, 1972], 161.) [3]1వ వచనంలో "నిబంధన" మరియు "ధర్మశాస్త్రం" అను పదాలు వరసగా వాడబడ్డాయి. సాధారణంగా, ధర్మశాస్త్రం అనేది నిబంధన విధులను కలిగియున్నదిగా చెప్పబడుతుందంటే (నిర్గమకాండము 20, తరువాతి వాక్యాల్లో ఇయ్యబడింది) నిబంధన అనేది దేవునికి మరియు మనుష్యులకు మధ్య ఒప్పందం. ఇది ధర్మశాస్త్రమునకు ముందే జరిగినది (నిర్గమకాండము 19). [4]ఫిన్‌బర్గ్ ఇలా వ్రాస్తున్నాడు, "వారు శ్రమలోనున్నప్పుడు వారెరిగిన దేవునికి మొర్రపెట్టారు కానీ యథార్థతతో కూడినది కాదు. వారు దేవున్ని ఎరిగియున్నామని చెప్పుకుంటున్న వారికి దేవుని జ్ఞానం లేదు" (Feinberg, 41). [5]"దేవున్ని నిజంగా ఎరిగి ఆయన్ను సేవించడంలోని 'మాధుర్యాన్ని' ప్రజలు తిరస్కరించారు" (Leon J. Wood, "Hosea," in *The Expositor's Bible Commentary*, vol. 7, *Daniel-Minor Prophets*, ed. Frank E. Gaebelein [Grand Rapids, Mich.: Regency Reference Library, Zondervan Publishing House, 1985], 201). [6]Hailey, 162. [7]Allen R. Guenther, *Hosea, Amos*, Believers Church Bible Commentary (Scottdale, Pa.: Herald Press, 1998), 153. [8]Hailey, 163 [9]"దేవుడు ఒకే ఒక బలిపీఠం ఉండాలని, అది కూడ యెరూషలేములోనే ఉండాలని ఆజ్ఞాపించాడు. అక్కడి బలులనే ఆయన అంగీకరిస్తాడు. అక్కడే ఆయన యాజకులుపని చేస్తున్నారు. అయితే ఇశ్రాయేలు ఎన్ని బలిపీఠాలను నిర్మించిందో అంతగా పాపం చేసింది (దాను, బేతేలు, ఇతర చోట్లను)" (Paul T. Butler, *The Minor Prophets: The Prophets of the Decline-Obadaiah, Joel, Jonah, Amos, Hosea*, Bible Study Textbook Series [Joplin, Mo.: College Press, 1968], 520). ఇశ్రాయేలు భక్తి జీవితానికి ప్రత్యామ్నాయంగా బలులను అర్పించేందుకు మరింతగా బలిపీఠాలు నిర్మించడం వలన పాపం ఎంతగానో పెరిగిపోయింది. (A. A. Macintosh, *Hosea,* International Critical Commentary [Edinburgh: T & T Clark, 1997], 324.) [10]"పదివేల ఆజ్ఞాలను" (పరిపూర్ణ ధర్మశాస్త్రము) ఇవ్వడం అనేది ప్రేమకు సూచన అనేది ఇప్పటి ప్రజలకు వింతగా ఉన్నా 8:12 చెప్పబడిన భావం అదే.

[11]David Allan Hubbard, *Hosea: An Introduction and Commentary,* The Tyndale Old Testament Commentaries (Downers Grove, Ill.: Inter-Varsity Press, 1989), 152. [12]Butler, 521. [13]పురాతన కాలంలో సామాన్య ఇశ్రాయేలీయుడు అరుదుగా మాంసాన్ని భుజించేవాడు. కాబట్టి కొన్ని ప్రత్యేక సందర్భాల్లో ఒక వ్యక్తి సమాధాన బలిని దేవుని యొద్దకు తీసుకు వస్తే, దహించవలసిన భాగాన్ని బలిపీఠం మీద అర్పించగా మిగిలిన దాన్ని అక్కడున్న వారందరూ ఆనందంగా తినేవారు. అయితే సమాధాన బలి యొక్క ఉద్దేశం. అక్కడి వారికి మాంసాన్ని అందించడం కాదుగాని, దేవునితోను, ప్రజలతోనూ సమాధానం చేసుకోవడం. ఇశ్రాయేలీయులు బలుల ఆత్మీయార్థాన్ని మర్చిపోయి అవి ఇచ్చే భౌతిక లాభాలను అపేక్షించారు. [14]జ్ఞానాన్ని వద్దనడం ద్వారా తమ "సృష్టికర్తను," ఈ లోకాన్ని సృజించిన వానిని, ఐగుప్తునుండి వారిని విడిపించిన వానిని వారు "మర్చిపోయారు." వారి మరుపు కోటలు, భవంతులు కట్టుకోవడంతో రెండు విధాలుగా సంబంధించి యుంది: (అ) వారు విలాస భవంతులు కట్టుకునేలా అభివృద్ధి చెందేలా చేసిన దేవున్ని వారు మర్చిపోయి, కృతజ్ఞత లేని వారయ్యారు; (ఆ) వారికి కోటలు లేకున్నా, దేవుడు వారిని కాపాడుతాడని వారు మర్చిపోయి, నమ్మకం లేని వారయ్యారు.